తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
05 జూలై 2026
పేజీలు : 8
Follow :



## మండల అధ్యక్షుల ఎంపికపై కాంగ్రెస్‌లో భగ్గుమన్న అసంతృప్తి

○మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలపై సీనియర్ల ఆగ్రహం?
○పాతవారికే మళ్లీ పదవులు... కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఎక్కడ?
○'పార్టీ కోసం పని చేసింది ఎవరు... పదవులు పొందింది ఎవరు?' అంటూ మండిపడుతున్న కాంగ్రెస్ శ్రేణులు

**మర్రిగూడ, జూలై 4 (జనంసాక్షి)**
మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్షుల నియామకాలు తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఇటీవల ప్రకటించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుల జాబితాపై పార్టీ సీనియర్ నాయకులు, దీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు సమాచారం. ముఖ్యంగా మర్రిగూడ మండలంలో పాత నాయకులకే మళ్లీ బాధ్యతలు అప్పగించడం, కొత్త వారికి అవకాశం కల్పించకపోవడం వివాదానికి దారితీసిందని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. పార్టీ కోసం ఏళ్ల తరబడి శ్రమించిన కార్యకర్తలను పక్కనపెట్టి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులకే ప్రాధాన్యం కల్పించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక నాయకులతో విస్తృతంగా చర్చించకుండా నియామకాలు జరిగాయని, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని కొందరు కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.
రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి గ్రామస్థాయిలో శ్రమించిన కార్యకర్తలకు న్యాయం జరగలేదని అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎన్నో సంవత్సరాలుగా పార్టీ జెండాను మోసిన నాయకులకు అవకాశం ఇవ్వకుండా, ఇప్పటికే పదవులు చేపట్టిన వారినే మళ్లీ నియమించడం వల్ల కార్యకర్తల్లో నిరాశ పెరుగుతోందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.
"పార్టీ కోసం పని చేసింది ఎవరు? పదవులు అనుభవిస్తున్నది ఎవరు?" అనే ప్రశ్న ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణుల్లో ప్రధాన చర్చగా మారింది. ప్రజల్లో గుర్తింపు ఉన్న నాయకులను కూడా పక్కన పెట్టడం వల్ల పార్టీ బలహీనపడే ప్రమాదం ఉందని కొందరు సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు.
కాంగ్రెస్‌లో ప్రస్తుతం "ఎమ్మెల్యే వర్సెస్ సీనియర్ నాయకులు" అనే పరిస్థితి ఏర్పడిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. నాయకత్వ నిర్ణయాలపై బహిరంగ అసంతృప్తి వ్యక్తమవుతుండటంతో అంతర్గత విభేదాలు మరింత ముదిరే అవకాశముందనే ఆందోళన వ్యక్తమవుతోంది.




రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, తదుపరి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీలో సమన్వయం అవసరమని, అసంతృప్తి కొనసాగితే పార్టీకి రాజకీయంగా నష్టం జరిగే అవకాశముందని కొందరు నాయకులు హెచ్చరిస్తున్నారు.
అయితే ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లేదా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం నుంచి అధికారిక స్పందన వెలువడలేదు. వారి స్పందన వెలువడిన తర్వాత పూర్తి వాస్తవాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



## డిగ్రీ విద్యార్థులకు అన్న-అక్క టీచింగ్ మెంటార్ షిప్

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 4 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ఈ వార్షిక విద్యా సంవత్సరం లో డిగ్రీ విద్యార్థులకు వినూత్నంగా ×అన్న-అక్క× మెంటార్ షిప్ టీచింగ్, లెర్నింగ్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినదని ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు తెలంగాణ కళాశాల విద్యా కమిషనర్ శ్రీ మతి దేవసేన ఉత్తర్వులు జారీ చేశారని వెల్లడించారు.ఇందులో భాగంగా తమ కళాశాల లో ఐదవ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు మొదటి విడత లో 350మంది ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్ లో శిక్షణ పొందారని, ఎంపిక చేసిన 59 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ ను బోధించడమే అన్న-అక్క కార్యక్రమ లక్ష్యమని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు డా.పి.సర్వేశ్వరరావు,డా.డి.శ్రీనివాస్,డా.పి.వేణుమాధవ్, తొలుత హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో శిక్షణ పొందారని తెలిపారు.అనంతరం కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు మాస్టర్ ట్రైనర్స్ గా శిక్షణా అంశాలను బోధించారని తెలిపారు. విద్యార్థులుగా విడతలవారీగా 30 గంటలు, సెప్టెంబర్ 5వరకు బోధిస్తారని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.కె.నాగేశ్వరరావు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.

### రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న
## నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి
### ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

**భద్రాచలం జూలై 04 (జనంసాక్షి)**
రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం వరకు కృషి చేస్తున్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 20 సంవత్సరాల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం చిత్రపటానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
జడ్పీటీసి స్థాయి నుండి ప్రారంభమైన రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయాణం నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అలంకరించడం ప్రతి కార్యకర్తకు గర్వకారణమన్నారు. రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల విశ్వాసాన్ని సంపాదించి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ముందుండి, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నాయకత్వానికి కాంగ్రెస్ శ్రేణులంతా అండగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూనెం కృష్ణ, రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పెద్దినేని శ్రీనివాస్, చింతాడి చిట్టిబాబు, దరపునేని రాంబాబు, మామిడి పుల్లారావు, చింతాడు రామకృష్ణ, బొల్లినేని ధర్మారావు, ఎం. రామచంద్రరావు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం కార్పొరేషన్, జూలై - 04 ( జనంసాక్షి)**



జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో చేపట్టిన రహదారులు, వంతెనలు, భవనాలు తదితర అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ మిటింగ్ హాల్ లో ఆర్‌డబీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూరహదారులు, భవనాల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.సీఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో ప్రజల ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల అమలులో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం కేబుల్ బ్రిడ్జి ప్రాంతంలో కొనసాగుతున్న రహదారి పనులు, ముదిగొండ?వల్లభి ఫోర్‌లేన్ రహదారి నిర్మాణ పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిర్ణీత మెజర్‌మెంట్ ప్రకారం చేపట్టాలని సూచించారు.బోనకల్?ఆలపాడు రహదారి నిర్మాణంలో సంబంధిత తహసీల్దార్‌కు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించి, అనుమతులు వచ్చిన వెంటనే పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ నెలలో ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని అభివృద్ధి పనులు, ఏర్పాట్లను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా శాఖల మధ్య సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పనుల పురోగతిని వివరించగా, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్‌డబీ ఎస్ఈ యుగంధర్, ఈఈ బషీర్, సీతారామయ్య, డిఈ భగవాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఉచిత మెడికల్ క్యాంపు..

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 4 (జనంసాక్షి)**
అందరికీ తక్కువ ఖర్చుతో వైద్య సౌకర్యాలు కల్పించడానికి ఒక సంజీవని లెక్క ఖమ్మం మెడికల్ క్యాంపు నెల నెలా నడుస్తుందని ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ప్రముఖ డాక్టర్. అనిమేష్ రెడ్డి, సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. అఖఓ పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, ఃఎఐ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మంచికంటి హాల్ లో శనివారం జరిగిన నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపుకు వందలాది మంది పేషెంట్లు వచ్చారు. ముందుగా డాక్టర్స్ డే సందర్భంగా పలువురు డాక్టర్లకు నాయకులు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ అనిమేష్ రెడ్డి, అఖఓ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం నమ్మకమైన నాణ్యతకు చిరునామాగా ఈ మెడికల్ క్యాంపు మారింది అని కొనియాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారిన ఆహారపు అలవాట్లు, బిజీ జీవనశైలితో ఎన్నో వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఫాస్ట్ ఫుడ్, జింక్ ఫుడ్ వాడకం తగ్గించాలి అని కోరారు. ప్రతి రోజూ వ్యాయామం జీవితంలో ఒక భాగం చేసుకోవాలి అని కోరారు. చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇతర ఇన్ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా బడ్జెట్లో ఆరోగ్య రంగంలో పేద ప్రజలు కోసం నిధులు మరింత పెంచాలని డిమాండ్ చేశారు రాబోయే కాలంలో ఖమ్మం మెడికల్ క్యాంపు లో మరింతగా ఆధునిక వైద్య సౌకర్యాలు కల్పించడానికి భవిష్యత్తు లో తగిన ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలిపారు. తిరిగి వచ్చే నెల ఆగస్టు 1న న ఉచిత మెడికల్ క్యాంపు వుంటుంది అని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు లో ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ సౌజన్యంతో డాక్టర్లు అనిమేష్ రెడ్డి, విష్ణుప్రియ , అభిలాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఫైబ్రో స్కాన్, ఇఅఉ, ౧ఊంఎఖీఎఆ టెస్ట్ లు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వందలాది మంది పేషెంట్లకు ఉచితంగా టిఫిన్ సౌకర్యం ఏర్పాటు చేసి రెండు సార్లు బ్లడ్ టెస్ట్ లు నిర్వహించిన




అనంతరం ప్రముఖ డాక్టర్లు చీకటి భారవి, రావిళ్ళ రంజిత్, గడిపూడి రాజేష్, యలమద్ది వినీషా , పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల రంగారావు పర్యవేక్షణలో మెడికల్ చెకప్ చేసి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ , బోడపట్ల సుదర్శన్, పారుపల్లి అరుణ కుమారి, పి. శివనారాయణ, జె వెంకన్న బాబు, వాసిరెడ్డి వీరభద్రం, ాఐ . అఫ్జల్ , పగడాల నాగేశ్వరరావు , పి ప్రమీల , విజయలక్ష్మి , సీతా, రామశేఖరం తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి



**చంద్రుగొండ, జూలై 4 (జనంసాక్షి):** చంద్రుగొండ వాసవి క్లబ్ అధ్యక్షుడు వి.ఎన్. కుక్కడపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్, ఆర్యవైశ్యుల ఆరాధ్యుడు, నిరాడంబర నాయకుడు కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను శనివారం స్థానిక సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రజాసేవకు, విలువలతో కూడిన రాజకీయాలకు రోశయ్య చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఆయన నిరాడంబరత, నిజాయితీ, అంకితభావం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం వీరభద్రరావు, కుక్కడపు రాంబాబు, లగడపాటి రంగారావు, కుక్కడపు నరేష్ కుమార్, కుక్కడపు కిరణ్, సంకా శంకర్, కుక్కడపు రామకృష్ణ, కుక్కడపు గణేష్, చిట్లూరి సుధాకర్, దారా రంజిత్, పసుమర్తి కృష్ణ కిషోర్, వాసవి యూత్ సెక్రటరీ సంకా సునీల్, ట్రెజరర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మడుపల్లి ఉన్నత పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్ బహుకరణ

మధిర, జూలై 04 (జనంసాక్షి):
పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మడుపల్లి లో ఉపాధ్యాయ సిబ్బందికి ఉపయోగపడే వాటర్ డిస్పెన్సర్ ని ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీమతి వేమిరెడ్డి లక్ష్మి శనివారం తులసి ప్రారంభించారు .సుమారు పదివేలు విలువ చేసే వాటర్ డిస్పెన్సర్ ను ఈ పాఠశాల పూర్వ విద్యార్థిని పుట్లూరి నందిని మేనేజర్ ,స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ముంబాయి, వితరణగా అందించారు. దాతలను పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర చారి, కోటేశ్వరరావు, ఆదాము, కిషోర్, శైలజ ,జ్యోతిర్మయి, సంధ్యాలక్ష్మి, శ్రీదేవి ,శర్మ ,సాములు, మాధవరావు మరియు సిబ్బంది రామకృష్ణరాజు, సువర్ణ, సీత, శేషయ్య తిరుపతమ్మ పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 4 (జనంసాక్షి)**
రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో గిరిజన దివాసీల సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని జూలై 18,19వ తేదీల్లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రాంమూర్తి నాయక్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా సమితి కార్యవర్గ సమావేశం బాణోతు రాంబాబు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమయంలో గిరిజన సమాఖ్య జిల్లా ఇన్చార్జి మహ్మద్ మౌలానా, రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రాంమూర్తి నాయక్ హాజరై మాట్లాడుతూ. ఆదివాసీ, గిరిజన, ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదని కేంద్ర ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాలరాస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అణిచివేస్తుందని గిరిజన, ఆదివాసీల హక్కులను పరిరక్షించడం కోసం




పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గిరిజనులకు మిగులు భూములకు పట్టాలు ఇవ్వాలని గత ప్రభుత్వ హయాంలో మంజూరైన లబ్దిదారులకు ట్రైకార్ లోన్లకు బడ్జెట్ కేటాయించి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం జూలై 18 19వ తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేదర్ రెడ్డి, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బానోతు జగ్నాధం , గిరిజన సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యులు బాణోతు భరత్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా నర్సింహా, దుంగ్రోతు శేఖర్, కంపా అమరయ్య, గుగులోతు శ్రీను , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**○ అరుణోదయ మాజీ రాష్ట్ర కార్యదర్శి నాగన్న కన్నుమూత**

**○ నివాళులర్పించిన గుమ్మడి నరసయ్య, పువ్వాడ అజయ్**

**ఖమ్మం, జూలై 4, (జనంసాక్షి) :**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర మాజీ కార్యదర్శి, పాత తరం నాయకుడు నాగన్న శనివారం కన్నుమూశారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని సందర్శించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ.. తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామంలో ఒక సాధారణ పేద కుటుంబంలో జన్మించిన నాగన్న, అత్యవసర స్థితి (ఎమర్జెన్సీ) కాలంలో పాలేరుగా పనిచేస్తూనే నక్సల్బరీ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారని గుర్తుచేశారు. శ్రీపాద శ్రీహరి ప్రధాన అనుచరుడిగా, 1974 నుంచి న్యూడెమోక్రసీ విభాగంలోచేరి సుదీర్ఘకాలం అజ్ఞాత జీవితంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు చేశారని కొనియాడారు. అంతటి ఉన్నత స్థానానికి ఎదిగినప్పటికీ, ఖమ్మం గొల్లగూడెం ప్రాంతంలో ఒక సాధారణ రేకుల షెడ్డులో నివసిస్తూ ఆఖరి శ్వాస వరకు ఆదర్శవంతమైన, నిజాయితీతో కూడిన జీవితాన్ని గడిపారని వారు పేర్కొన్నారు. ప్రజా గాయకులు జయరాజు, విమలక్క మాట్లాడుతూ.. అరుణోదయ సాంస్కృతిక రంగంలో నాగన్న తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేసుకున్నారు. 1980ల కాలంలో వేదికలపై ఆయన "అన్న అమరుడు రా..." అంటూ గొంతెత్తి పాడుతుంటే సభా ప్రాంగణాలు కన్నీళు పెట్టేవని, ప్రజా నృత్యాలు, విప్లవ గీతాల ద్వారా ఎందరో యువకులను ఆయన సాంస్కృతిక రంగం వైపు నడిపించారని శ్లాఘించారు. తోటి శ్రేణులు ఇల్లెందు అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మరణించినప్పటికీ, మొక్కవోని ధైర్యంతో యావత్ కుటుంబాన్ని ప్రజా ప్రయోజనాలకే అంకితం చేసిన యోధుడు నాగన్న అని నివాళులర్పించారు. సంతాప సభలో పాల్గొన్న ప్రజా శ్రేణులు మాట్లాడుతూ.. కష్టకాలంలో సంస్థలను, ఉద్యమాలను కాపాడిన ఎన్నో పాత తరం కుటుంబాలను నేటి నాయకత్వాలు పట్టించుకోకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు 1980వ దశకంలో చంద్ర పుల్లారెడ్డి, రామా నరసయ్యల మధ్య సిద్ధాంతపరమైన విభేదాలు వచ్చినప్పుడు.. కింది స్థాయి శ్రేణులు క్రమశిక్షణతో వ్యవహరించి సక్రమమార్గంలో నడిపిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. నేడు కొన్ని సంస్థలు పాత తరాన్ని, బాధిత కుటుంబాలను నిర్లక్ష్యం చేయడం వల్లే బలహీనపడుతున్నాయని, ఇప్పటికైనా పాత-కొత్త తరాల మధ్య నిబద్ధత, క్రమశిక్షణను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఏదేమైనా ప్రజా హృదయాలలో నారాయణ, నాగన్నల వంటి నాయకులు చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. నాగన్న భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో ప్రజా నాయకులు చెరుకు సుధాకర్, ఏపూరి సోమన్న, నాటి



ఆంధ్ర రాష్ట్ర ప్రతినిధి గాదె మాధవరెడ్డి, జనశక్తి నాయకులు పుల్లయ్య, మదన్న, చిన్న చంద్రన్న, ఝాన్సీ, హైదరాబాద్ ఐఎఫ్టీయూ నాయకురాలు పద్మ తదితరులు ఉన్నారు. వీరితో పాటు వందలాది మంది ప్రజాసంఘాల ప్రతినిధులు, అభిమానులు తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు

# విద్య, చైతన్యంతోనే సాధికారత:వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి







**నల్గొండ, జూలై 4 (జనం సాక్షి):**
విద్య, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నల్గొండ వన్‌టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. 21వ శతాబ్దంలో విద్య, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సాంకేతిక పరిజ్ఞానం అనే నాలుగు అంశాలు ప్రతి విద్యార్థి విజయానికి కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు స్పష్టమైన లక్ష్యంతో ధైర్యంగా ముందుకు సాగాలని, భయం, సంకోచానికి తావివ్వొద్దని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, దేశ నాయకులుగా ఎదుగుతారని చెప్పారు. అనంతరం సైబర్ భద్రత,మహిళల రక్షణ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు, అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైళ్లను క్లిక్ చేయొద్దని, ఓటీపీ, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళల భద్రత కోసం అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112 నంబర్లకు కాల్ చేయాలని, నల్గొండ పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ప్రిన్సిపల్ శాంతా మేరీ, సీబీఎస్‌ఈ స్కూల్ ప్రిన్సిపల్ అరుణ మేరీ, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రహీం, పోలీస్ సిబ్బంది ఇర్ఫాన్, గాంధీ, కృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 6న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట (జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 6న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శరత్ మాక్సి లేజర్ కంటి ఆసుపత్రి వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దొడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**మోత్కూర్ జూలై 4 (జనం సాక్షి)**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చరిత్రను నేటి తరాలకు తెలియజేసేందుకు ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరజీవి దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీపీఐ మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడిగా, వేలాది మంది అమరులలో తొలి త్యాగధనుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. నిజాం నిరంకుశ పాలన, దమనకాండకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటంలో పాల్గొని తన ప్రాణాలను అర్పించిన మహనీయుడని కొనియాడారు. దొడ్డి కొమురయ్య జీవితం, ఆయన చేసిన త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలంటే ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడం అవసరమని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రియుడితో భర్తను హత్య చేయించిన భార్య

## హత్య కేసు మిస్టరీని ఛేదించిన ములుగు పోలీసులు

**రాజాపేట, జూలై 4(జనంసాక్షి):**



పథకం ప్రకారమే ప్రియుడితో భర్తను హత్య చేయించిన భార్య కేసు మిస్టరీని ములుగు పోలీసులు 24 గంటల్లోనే ఛేదించగా రాజపేట మండలంలో తీవ్ర చర్చ నెలకొంది . శనివారం ములుగు సీఐ సురేష్ కుమార్ పోలీసులు సిసిఎస్ బృందంతో కలిసి మీడియాకు వివరాలు చెప్పారు. ఈనెల 26వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం ములుగు సమీపంలోని జాకారం శివారులోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వెనుక గల వ్యవసాయ భూమిలో పోలీసులు కనుగొన్నట్లు తెలిపారు. జాకారం గ్రామ కారోబార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించినట్లు, మృతుని వివరాల కోసం ములుగు జిల్లా పోలీసు అధికారి ఆదేశాలతో ములుగు సిఐ, సిసిఎస్, పోలీసులు ఏడు బృందాలుగా విడిపోయి శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మృతుని వివరాలు సేకరించినట్లు చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రానికి చెందిన సిరిపంగ నరసింహులు (42) గా పోలీసులు నిర్ధారణ చేశారు. అంతేకాకుండా కేవలం 24 గంటల్లో మృతుని హత్యకు గల కారణాలను తెలుసు కోనడంతోపాటు నిందితులను అరెస్టు చేశారు. విచారణలో ఆశ్చర్యం ఆందోళన కలిగించే నిజాలు బయటపడ్డాయి. మృతుడు సిరిపంగ నరసింహులు భార్య శోభారాణి, తాపీ మేస్త్రి అలా పెద్ద వెంకటేశ్వర్లు తో గల అక్రమ సంబంధమే కారణమని విచారణలో వెల్లడైంది. దీంతో సిరిపంగా నరసింహులు భార్య శోభారాణి, తాపీ మేస్త్రి అలా పెద్ద వెంకటేశ్వర్లు సహాయం చేసిన మరో తాపీ మేస్త్రి నీల దుర్గారెడ్డి లను అరెస్టు చేసినట్లు ములుగు పోలీసులు చెప్పారు. ఇట్టి కేసులో నిందితుల నుండి ఏపీ 10 ఏపీ 56 31 సాంట్రో కారు, మూడు సెల్ ఫోన్లు హత్యకు ఉపయోగించిన నైలాన్ తాడు, బండరాయిలను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. తక్కువ కాలంలో హత్య కేసు మిస్టరీని ఛేదించిన ములుగు సిఐ సిసిఎస్ పోలీసు బృందాన్ని జిల్లా పోలీసు అధికారి ప్రత్యేకంగా అభినందించారు.



## నాగన్నకు నివాళులర్పించిన డాక్టర్ కె వి కృష్ణారావు బృందం

ఖమ్మం కార్పొరేషన్, జూలై 4 (జనం సాక్షి )
తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా కె వి కృష్ణారావు అరుణోదయ... నాగన్న పార్థిక దేహాన్నికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు . ప్రజా సాంస్కృతిక ఉద్యమం పట్ల ఆయనకున్న నిబద్ధత చాలా గొప్పదని ఆయన మరణం బహుజనులకు తీరని లోటని పేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్న మహనీయుడని ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం ఆయన ఆటపాటలతో సమాజాన్ని మేల్కొల్పి పేదవాడి గుండెలో వెలుగై నిలిచారని అన్నారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , బొబ్బిలి భరత్ చంద్ర , బానోతు భద్రు నాయక్ , అనిల్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దడమే లక్ష్యం

### ❍ఇఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

### ❍ రూ. 30 లక్షల వ్యయంతో నాలుగు తరగతి గదుల భవనం నిర్మాణం

**చౌటుప్పల్ జూలై 4(జనం సాక్షి)**
ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఇఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ తెలిపారు. సంస్థాన్ నారాయణ పురం మండల పరిధిలోని అల్లందేవిచెరువు గ్రామంలో తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. రూ. 30 లక్షల సొంత నిధుల వ్యయంతో గ్రామంలో నూతనంగా నిర్మించిన నాలుగు తరగతి గదుల ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ఆయన శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ అర్హత, ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, వారి మార్గదర్శకత్వంలో చదివితే పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఏ గ్రామంలోనైతే విద్యావ్యవస్థ బాగుంటుందో, ఆ గ్రామంతో పాటు దేశం కూడా బాగుపడుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ బడులకు పంపి ఆర్థిక ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలన్నారు. గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్యరాజుగౌడ్ మాట్లాడుతూ... తాము అడిగిన వెంటనే స్పందించి, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం రూ. లక్షలు వెచ్చించి పాఠశాల భవనాన్ని నిర్మించి ఇచ్చిన భాస్కర్‌కు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపసర్పంచ్ ముక్కర్ల కవిత స్వామియాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఇఎల్వి ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఓటర్ల హక్కులను కాలరాసేందుకు బిజెపి కుట్రలు ఎమ్మెల్యే కుంభం

**బిఎల్వోలు అప్రమత్తంగా ఉండాలని సూచన**



**బీబీనగర్ జనంసాక్షి:**
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ) పేరుతో ఓటర్ల హక్కులను కాల రాసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శనివారం బీబీనగర్ మండల బిఎల్ఏ లతో కొండమడుగు పరిధిలో గల రాగల రిసార్ట్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి ఃఒం అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో ఇంటింటికీ పర్యవేక్షణ నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, ఇతర సవరణల ప్రక్రియలో ప్రజలకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ నెలాఖరులో విడుదలయ్యే డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాకు ముందే ప్రతి బూత్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటర్ల జాబితాలో ఏవైనా పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు, బూత్ కమిటీలు, ఃఒంలు సమన్వయంతో పనిచేసి ఒక్క అర్హుడి ఓటు కూడా కోల్పోకుండా చూడాలని పిలుపునిచ్చారు. పేరుతో బీజేపీ దేశవ్యాప్తంగా ఓటర్ల హక్కులను కాలరాసే కుట్రకు పాల్పడుతోందని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో సుమారు 90 లక్షల, బీహార్‌లో 40 లక్షల ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగించిన విషయాన్ని గుర్తు చేస్తూ, అలాంటి పరిస్థితులు తెలంగాణలో తలెత్తకుండా కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి అర్హుడి ఓటును కాపాడేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తామని, ప్రజలు కూడా ఓటర్ల జాబితాను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గోలి పింగళి రెడ్డి, ఫోటోల శ్యామ్ గౌడ్, పంజాల రామాంజనేయులు గౌడ్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వెంకిర్యాలలో అండర్ డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే



**బీబీనగర్ (జనంసాక్షి):**
బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో అండర్ డ్రైనేజీలను శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు చింతల లక్ష్మీనారాయణ అండర్ డ్రైనేజీ లైన్లు ధ్వంసం కావడాన్ని, పైప్ లైన్లు సక్రమంగా లేకపోవడాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే అండర్ డ్రైనేజీ పునర్నిర్మాణ పనులను చేయించి సమస్యను పరిష్కరించేలా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, పంచాయితీ సెక్రటరీ వెంకటేశ్వర చారీ, కారో బార్ శ్రీ శైలం, లింగం గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండమడుగులో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం



**బీబీనగర్ (జనంసాక్షి):**
మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ నిర్మాణ పనులకు భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల సక్రమ నిర్వహణ ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుతో పాటు గ్రామాల్లో పరిశుభ్రత మరింత మెరుగుపడుతుందని అన్నారు. అలాగే కొండమడుగు లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిధిలో సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు అంతకుముందు మండల పరిధిలోని మక్తా అనంతారం గ్రామ శివారులో కొనసాగుతున్న బునాదిగాని కాలువ కల్వర్టు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గోలి పింగళి రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పంజాల రామాంజనేయులు గౌడ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సుర్వి వేణు గౌడ్, సర్పంచ్ కడెం పాండురంగం, ఉపసర్పంచ్ అరిగె శ్రీధర్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె. సుభాషిని, నాయకులు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, పంజాల ఆంజనేయులు గౌడ్, వార్డు సభ్యులు భాను శ్రీ వేణు, అఖిల రమేష్, బాబురావు, లావణ్య శ్రీకాంత్, కిషోర్, అనిత హరికృష్ణ రెడ్డి, భాస్కర్, రజిత హరి శంకర్ వెంకటేష్, సంపూర్ణ కిరణ్, అశోక్ పాల్గొన్నారు.



## డిప్యుటేషన్ రద్దు చేయాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓకు వినతి

**రామన్నపేట, జూలై 4 (జనంసాక్షి):**
మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్‌ను డిప్యుటేషన్‌పై ఇతర చోటుకు పంపిన నిర్ణయాన్ని వెంటనే రద్దు చేసి, విద్యార్థులు, పాఠశాల పరిపాలనా అవసరాల దృష్ట్యా అదే పాఠశాలలో కొనసాగించాలని కోరుతూ మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశం మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ డిప్యుటేషన్ కారణంగా పాఠశాల పరిపాలనా పనులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు, నాయకులు గంటెపాక శివకుమార్, మేడి ముకుంద, పుట్టల ఉదయ్ కుమార్, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపు**

**కనగల్లు, జూలై 4 (జనంసాక్షి)**
జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల రాయతీలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న చేపట్టేనిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు డబ్ల్యూ జె జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కనగల్ మండల కేంద్రంలో విలేకరుల తో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అయిన దగ్గర్నుంచి ఉత్తర్వులు జారీ చేశారని కేవలం మన జిల్లాలోని ఉత్తర్వులు ఇవ్వకుండా కమిషనరేట్ నుంచి ఆదేశాలు రావాలని జిల్లా అధికారులు కాలయాపన చేస్తూ నాన్పుడి ధోరణి అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. జూన్ 5న జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి కి యూనియన్ పక్షాన కలిసి విద్యార్థులకు రాయతీలు వెంటనే అమలు చేయాలని వినతి పత్రాలు అందజేసిన వాటిపై ఇప్పటివరకు స్పందనలేదని తెలియజేశారు. తక్షణమే అధికారులు స్పందించి జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల రాయితీ ఇచ్చేలా సర్కులర్ జారీ చేయాలని లేని పక్షంలో జంగు సైరన్ కొనసాగిస్తామని హెచ్చరించారు.

# సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో ఇంటర్ స్పాట్ కౌన్సెలింగ్

**విద్యార్థులకు సువర్ణావకాశం**

**మోత్కూర్ జూలై 4 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు మోత్కూర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎం. స్వామి తెలిపారు. ఈ నెల జూలై 6, సోమవారం ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు వలిగొండ (బీబీనగర్) సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ), బోనాఫైడ్ సర్టిఫికెట్, పదో తరగతి ఒరిజినల్ మార్కుల మెమో లేదా ఆన్‌లైన్ ఉత్తీర్ణత ధృవీకరణ పత్రంతో పాటు ఇతర ఒరిజినల్ ధృవపత్రాలను తీసుకుని కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం. స్వామి కోరారు.

## రామన్నపేటలో చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**రామన్నపేట, జూలై 4 (జనంసాక్షి):**
రామన్నపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న శ్రీ భూనీలా సమేత చెన్నకేశవ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారంనాడు వేద పండితులతో విశ్వకసేన పూజ, పుణ్యవచనం, పంచసూక్త హోమ ములు, చండీ యాగం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వేదపండితుడు కారంపూడి గీత నర్సింహాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్ జానకి ప్రారంభించారు. స్థానిక సర్పంచ్, ఆలయ గౌరవాధ్యక్షురాలు గరిక సత్యనారాయణ రాధిక, ఉప సర్పంచ్ మోటే రమేష్, న్యాయవాది అశోక్ కుమార్, జెల్ల వెంకటేశం, కోట సుధాకర్, గోదాసు అంజయ్య, కె.విజయ నందం, శీలా నాగభూషణం, చిందం లింగయ్య, గూడ లతా వరదాచార్యులు చిన్నపూడి శ్రీదేవి, కారంపూడి శ్రీదేవి కృష్ణమాచార్యులు, గోపాల చారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.





### భరత్ విద్యాసంస్థలందు

# ఘనంగా బ్లూ డే సెలబ్రేషన్స్

**మధిర, జూలై 04 (జనంసాక్షి) :**
మదిలే పట్టణంలోని భరత్ కిడ్స్ విభాగం నందు శనివారం బ్లూ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ విద్యాలత వెంకటరెడ్డి బ్లూ కలర్ గురించి వివరించడం జరిగింది. నీలం రంగు సాధారణంగా ప్రశాంతత ,నమ్మకం, విశ్వసనీయత మరియు జ్ఞానానికి ప్రతిక. ఆకాశం సముద్రం యొక్క వికృతిని సూచిస్తుంది వివిధ సంస్కృతులలో నీలం రంగు దైవత్వం అధికారం స్థిరత్వాన్ని సూచిస్తుందని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు ,డీన్ రవీందర్ రెడ్డి , ప్రైమరీ ప్రిన్సిపాల్ ఉమా , ప్రైమరీ ఇంచార్జ్ స్రవంతి , ప్రీ ప్రైమరీ ప్రిన్సిపల్ ప్రియాంక ఉపాధ్యాయినీలు ప్రశాంతి, లావణ్య, శ్రీవల్లి, పూజిత పాల్గొనడం జరిగింది.

# బూర్గంపహాడ్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్ల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల..

**బూర్గంపహాడ్ జూలై 04 (జనంసాక్షి)**



ఐసీడీఎస్ ప్రాజెక్ట్ బూర్గంపహాడ్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి కె.ఎం. తార (సీడీపీఓ) ఒక ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పోస్టుల వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన ధ్రువపత్రాలు, వెయిటేజ్ వివరాలు తదితర సమగ్ర సమాచారం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డులు, మండల కార్యాలయాల నోటీస్ బోర్డులపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు నోటిఫికేషన్‌ను పూర్తిగా పరిశీలించి, అందులో పేర్కొన్న వెయిటేజ్ ఆధారంగా నిర్దేశిత గడువులోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అభ్యర్థులు నోటిఫికేషన్‌లోని నిబంధనలు, షరతులను తప్పనిసరిగా పాటించాలని, మరిన్ని వివరాలకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని సంప్రదించాలని సీడీపీఓ కె.ఎం. తార తెలిపారు.

# బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థికి ఆర్థిక చేయూత

కల్లూరుజూలై 4(జనం సాక్షి)
కల్లూరు మండలం చంద్రుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన రామిశెట్టి వెన్నెల పదవ తరగతిలో 571 మార్కులతో మండల స్థాయి ర్యాంకు సాధించారు. బాసర త్రిబుల్ ఐటీ లో సిటు సాధించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన రామిశెట్టి సాయి వెన్నల కు స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో నర్సింగ్ (యు.ఎస్.ఎ) ధాత ద్వారా 15200 ఆర్థికసహయాన్ని పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు గ్రామ సర్పంచి కాటంనేని విజయలక్ష్మి ఉప సర్పంచి రాధాకృష్ణ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగమణి స్ఫూర్తి కమిటీ సభ్యులు చేతుల మీదుగా శనివారము అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్ఫూర్తి ఫౌండేషన్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కాటంనేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# ట్రస్టు ఏర్పాటుతో ఆలయం మరింత అభివృద్ధి చెందుతుంది

## ఆలయ శాశ్వత ధర్మకర్త కుంభం మనోహర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, జులై 4 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పట్టణంలో కీర్తిశేషులు స్వర్గీయ కుంభం పుల్లారెడ్డి సుజాతమ్మలు నిర్మించిన ప్రముఖ శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం (అర్ధగిరి క్షేత్రం, మల్లెల గట్టు ) మరింత అభివృద్ధి చెందాలంటే ట్రస్టు ఏర్పాటు చేయాలని ఆలయ శాశ్వత ధర్మకర్త కుంభం మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 111 మంది సభ్యులతో ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ట్రస్టులో సభ్యత్వం పొందేవారు 33,111 రూపాయలు చెల్లించి సభ్యత్వం పొందాలన్నారు. ఈనెల జూలై 15 తారీకు లోపు డబ్బులు చెల్లించిన వారికి మాత్రమే మొదటగా కమిటీలో అవకాశం ఉంటుందన్నారు. జులై 18 శనివారం 10 గంటలకు ఆలయం వద్ద సర్వసభ్య సమావేశం ఉంటుందని తెలియజేశారు. ఆరోజు ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అందరి సమక్షంలో కమిటీ సభ్యులను ఎన్నుకుంటామన్నారు. ఆలయం వద్ద జరిగే కార్యక్రమాలు ఆలయ అభివృద్ధికి



సమయం ఇచ్చే వారికే కమిటీలో స్థానం కల్పిస్తామన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా శనివారం హాజరైన సభ్యుల సమక్షంలో కొన్ని సూచనలు, సలహాలు, అభిప్రాయాలు సేకరించారు. తదుపరి కార్యాచరణ పై సమాలోచన చేశారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ శాశ్వత ధర్మకర్త కుంభం మనోహర్ రెడ్డి సునీత, స్థానిక సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి, ఉట్కూరి శ్రీనివాస్ రెడ్డి, బండారు రాము (సుధాకర్), చిత్తరంజన్ రెడ్డి, నారాయణరెడ్డి, ప్రతాప్ రెడ్డి, పాంపాటి శ్రీధర్, సముద్రాల వెంకన్న, చెట్లపల్లి శ్రీనివాస్, కాసర్ల వెంకటేశ్వర్లు, రవీందర్, దాచేపల్లి నరేందర్, ఏరుకొండ రాము, తడకమల్ల శ్రీనివాస్, యాద ధనుంజయ, దొడ్డి సుధాకర్, కట్ట వెంకట్ రెడ్డి, అంకిశెట్టి శేఖర్, కామిశెట్టి నరేందర్, బూరుగు లోకేష్, ఇస్లావత్ సురేష్, సదానంద, శివకుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.



# ఘనంగా అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలు

**భద్రాచలం జూలై 04 (జనంసాక్షి)**
మన్యం వీరుడు స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతిని భద్రాచలం టీఎన్‌జీవో ఆధ్వర్యంలో 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ అల్లూరి చిత్రపటంకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య సంగ్రామంలో తెల్లదొరలను గడగడలాడించిన మహోజ్వల విప్లవ వీరుడని, కేవలం 26 సంవత్సరాల చిన్న వయసులోనే గిరిజనులను ఏకం చేసి, బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన అమరవీరుడు అని అన్నారు. అందుకే అతను ఆనాటి ప్రజలు మన్యం వీరుగుడుగా కీర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరబాబు, నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, గూటిబాలకృష్ణ లింగమూర్తి, అంజిబాబు, పాపారావు, వెంకటేశ్వరరావు, సతీష్ పాల్గొన్నారు.

# భద్రాచలంలో అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి

భద్రాచలం జూలై 04 (జనంసాక్షి)
భద్రాచలంలో అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరావును భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు కోరారు. కొత్తగూడెంలో శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసారు. అనంతరం వారు చర్ల నుంచి కొత్తగూడెంకు 100 కి.మీ. పరిధిలో కక్షిదారులకు ఇబ్బందులు లేకుండా భద్రాచలం ప్రధమశ్రేణి న్యాయస్థానం కోర్టు ఆవరణలో భద్రాచలంలో అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల కక్షిదారులు న్యాయవాదులకు దీనివల్ల ఆర్థికంగా కక్షి దారులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని న్యాయవాదులు వినతిపత్రంలో విన్నవించారు. ఈ కార్యక్రమంలో భద్రాచల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాస్ సన్ ఉపాధ్యక్షులు సున్నం రమేష్ హైకోర్టు సీనియర్ న్యాయవాది పివి కృష్ణమాచారి, రావి రామ్మోహన్, పేరాల నాగరాజు, ఎస్కే అక్తర్, పోకుల మోహన్ కృష్ణ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రంలో 22 రకాల పౌష్టిక ఆహార పంపిణీ..

**భద్రాచలం జూలై 04 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ముదిరాజ్ బజార్ అంగన్‌వాడీ కేంద్రం లో శనివారం ప్రభుత్వం అందించే 22 రకాల పౌష్టిక ఆహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడో వార్డు సభ్యురాలు బొంత రమణ మాట్లాడుతూ పిల్లలతో కలిసి కూర్చొని ఆహారం అందించారు. అలాగే పిల్లల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చిన్నారులకు గోధుమలు, శనగలు, వేరుశనగ, మినుములు, బియ్యం, పాలు, గుడ్డు, కూరగాయలు, పండ్లు, చక్కెర, నూనెతో పాటు ఐరన్, కాల్షియం, ప్రోటీన్, విటమిన్‌లతో పోషకాలను అందిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలను అంగన్వాడికి పంపి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# ఎస్ఐఆర్ ఫారాలపై అయోమయం.. ఓటర్లకు కొత్త చిక్కులు





● అధికారుల నిర్లక్ష్యంతో ఎస్ఐఆర్ పై ప్రజల్లో తీవ్ర ఆందోళనలు

● అధికారులు గ్రామాల్లో పర్యటించి ఓటర్లకు అవగాహన కల్పించాలి

● ఎస్ఐఆర్ విధానంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

**కొండమల్లేపల్లి, జులై 4 (జనంసాక్షి):** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్యూమరేషన్ ఫారాల భర్తీ ఓటర్లకు సవాల్‌గా మారింది. ముఖ్యంగా 2002 నాటి ఓటరు జాబితా వివరాలను తప్పని సరిగా నమోదు చేయాల్సి రావడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిరక్షరాస్యులు, వృద్ధులు పత్రాల్లో ఏ వివరాలు నమోదు చేయాలో అర్థంకాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 24 ఏళ్ల క్రితం తమ ఓటరు సంఖ్య, ఓటరు గుర్తింపు కార్డు నంబర్, సీరియల్ నంబర్, పోలింగ్ స్టేషన్ తదితర వివరాలు తెలియక అయోమయానికి గురవుతున్నారు. దీంతో సర్ సర్వే నత్తనడకన సాగుతున్నది. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఇస్తున్న ఫారాలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. క్షేత్రస్థాయిలో ఈ ఫారాల భర్తీ ప్రజలకు చుక్కలు చూపిస్తోంది. 2002 నాటి ఓటరు జాబితా వివరాలను ఫారంలో తప్పనిసరిగా నమోదు చేయాలని నిబంధన పెట్టడం పెద్ద సమస్యగా మారింది. ఆ పాత రికార్డులు దొరక్క వృద్ధులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సుదీర్ఘమైన ఈ ఫారాలను ఎలా నింపాలో అర్థంకాక నిరక్షరాస్యులు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ఫారాలు ఇవ్వకపోవడం, నిర్దేశిత సమయానికి రాకపోవడంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని కొన్ని గ్రామాల్లో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సరైన సమాచారం ఇవ్వకపోతే ఓటు హక్కు కోల్పోతామనే భయం ప్రజల్లో నెలకొంది. ఈ గందరగోళం నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించాలని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఎన్నికల సంఘాన్ని కోరుతున్నాయి. 2002 నాటి ఓటరు జాబితా ఆధారంగా వివరాలు నమోదు చేయాలని ఎన్నికల అధికారులు సూచించినప్పటికీ పాత జాబితాల్లో పేర్ల స్పెల్లింగ్ తప్పులు, ఇంటిపేరు మార్పులు, కుటుంబ వివరాల్లో వ్యత్యాసాలు ఉండటం ఓటర్లకు కొత్త సమస్యగా మారింది. కొందరి పేర్లు పాత జాబితాలో వేరే విధంగా ఉండగా, ప్రస్తుత జాబితాలో మరో విధంగా కనిపిస్తున్నాయి. వాటిని సరిచేయాలా లేక యథాతథంగా నమోదు చేయాలా అనే సందేహం ఎక్కువ మందిలో ఉంది. అదే సమయంలో 2002 జాబితాలో పేర్లు లేని కోడళ్లు, తర్వాత ఓటర్లుగా నమోదైన మహిళలు తమ పుట్టింటి వివరాలు వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరికి తల్లిదండ్రుల పేర్లు లేదా పాత ఓటరు వివరాలు దొరకకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు 2002 నాటి వయస్సు బదులు ప్రస్తుత వయస్సును నమోదు చేయాలా అనే విషయంలో అయోమయానికి గురవుతున్నారు. వలస వెళ్లిన ఓటర్ల విషయంలో కూడా బీఎల్ఓలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫారాలు అందజేయడానికి ఫోన్ ద్వారా సంప్రదిస్తున్నప్పటికీ, చాలామంది ప్రస్తుతం ఇతర ప్రాంతాల్లో ఉండటంతో ప్రక్రియ ఆలస్యం అవుతోంది. దీంతో సర్వే పూర్తి చేయడం సవాలుగా మారిందని బిఎల్ఓలు చెబుతున్నారు ఓటర్లు సరైన సమాచారం కోసం బీఎల్ఓలు లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. పుకార్లు, అనధికారిక సూచనలను నమ్మకుండా అధికారిక మార్గదర్శకాల ప్రకారం మాత్రమే ఫారాలు నింపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు గ్రామాల్లో పర్యటించి ఓటర్లను చైతన్య పరచాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. పరిస్థితులు నత్తనడకన ఇలాగే కొనసాగితే ఎస్ఐఆర్ విధానంపై ప్రజలు ఓటర్లు తిరగబడే అవకాశం ఉందని అధికారులు సైతం ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.



## ఉచిత పత్తి విత్తనాలు పంపిణీ

**వలిగొండ, జూలై 4 (జనంసాక్షి)**

మండలంలోని రైతు వేదికలో శనివారం మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ స్కీమ్ కింద పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .మండలంలోని వివిధ గ్రామాల రైతులకు సుమారు 225 ఎకరాలకు డెమో ప్లాట్స్ వేయుటకు ఉచితంగా పత్తి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి , నర్సయ్యగూడెం గ్రామ సర్పంచ్ పసల్ల జ్యోతి , సుంకిశాల ఉపసర్పంచ్ మంగ జగన్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



**రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిని శనివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, నాయకులు**



## తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమరయ్య

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**

ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమరయ్య అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం నేరేడుచర్ల ప్రధాన కూడలిలో దొడ్డి కొమరయ్య 80 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, నేటితరం యువతకు నాటి తరం త్యాగాలను వివరించాలని దేశం కోసం వారు చేసిన అసమాన త్యాగాలను అందరికీ తెలియ జేయాలని, నాడు దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి భీమిరెడ్డి నరసింహారెడ్డి బొమ్మగాని ధర్మ బిక్షం దొడ్డా నరసయ్య లాంటి మహనీయులు చేసిన అసమాన పోరాటాల వల్ల రాష్ట్రం భారతదేశంలో విలీన అయ్యిందని అందుకు మనమంతా గర్వపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచి కుంకు తిరుపతయ్య, బీసీ సంఘం నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య ,బిఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఇంజమూరి మల్లయ్య, గీత సంఘం రాష్ట్ర నాయకులు కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ పిల్లలమర్రి పుల్లయ్య తక్కెళ్ళ నాగార్జున ముత్యాల భాస్కర్ చందమల్ల వెంకన్న కాలం సైదులు సూరోజు వెంకటేశ్వర్లు వాడాల భాస్కర్ షేక్ ఇంద్ర భాష ఆకారపు గణేష్ బండి శ్రీనివాస్,పాల్గొన్నారు.

# వానకాలం వ్యవసాయ సాగుకు సన్నద్ధం కావాలి



● నకిలీ పత్తి విక్రయాలపై ప్రత్యేక దృష్టిసారించాలి

● నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలి

● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**యాదాద్రి, కరస్పాండెంట్ జులై 4 (జనంసాక్షి)**

రాష్ట్రంలో వానాకాలం వ్యవసాయ సాగుకు అధికార యంత్రంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అధి కారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వ్యవసాయం, విత్తనాలు, ఎరువు లు, ప్రజారోగ్యం, పంటల వైవిధ్యీకరణ, రైతు రిజిస్ట్రీ, త్రాగునీరు, ఇరిగేషన్, విద్య, వాతావరణ మార్పులు, ఉద్యానవనం, సూక్ష్మ సాగునీరు, ఆయిల్ పామ్ విస్తరణ, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో వానాకాలం-2026 సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేం దుకు అధికారులు రైతులను సమన్వయం చేసు కుంటూ సన్నద్ధం కావాలని తెలిపారు. రాష్ట్రంలో 138.49 లక్షల ఎకరాలలో సాగు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, రైతులకు అవసరమైన మేరకు 99.13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. జూలై నెలకు అవసరమైన ఎరువులను ముందస్తుగా నిల్వ ఉంచాలని, యూరియా అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయాలు, నిల్వలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, నానో యూరియా వినియోగాన్ని కూడా విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. రైతు రిజిస్ట్రీ కార్యక్రమంలో రాష్ట్రం దేశంలో ముందంజలో ఉందని, అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్త య్యేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించా లని తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధా న్యతనిస్తూ వరితో పాటు పప్పుధాన్యాలు, నూనె గింజలు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించా లని, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఉద్యాన పంటల అభివృద్ధి, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టుల అమలులో జిల్లాల వారీగా పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో నాణ్య మైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని, ఆహార తయారీ నుంచి పంపిణీ వరకు పరిశుభ్రత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల హాజరుకు అనుగుణంగా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఆధారంగా ఆహార అవసరాలను అంచనా వేసి వృర్థాలను నివారించాలని తెలిపారు. ఆహార నాణ్యత, పంపిణీ, పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌ను సమర్థంగా వినియోగించాలని, జిల్లా కలెక్టర్లు పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారుల తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వానకాలం వ్యవసాయ సాగుకు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతోపాటు ప్రత్యామ్నాయ పంటల సాగులో అవసరమైన మెలకువలు , రైతు నమోదు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించలన్నారు. త్రాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలపై ఎప్పటికప్పుడు పరిశీలించా లన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక, సాత్విక్, జిల్లా వ్యవసాయ అధికారి రమణా రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా విద్యాధికారి బిక్షపతి అధికారులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 4 (జనంసాక్షి)**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.

శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 81వ వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వెనుకబడిన తరగతుల కులాలకు అండగా నిలబడిన దొడ్డి కొమరయ్య మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. యువత దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలైన సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సర్ లో తప్పుదాలు చెయ్యొద్దు :ఆర్డీవో

**వలిగొండ, జూలై 4 (జనంసాక్షి )**



ఓటరు నమోదు (సర్) ప్రక్రియను పారదర్శకంగా తప్పులు దొర్లకుండా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు భువనగిరి ఆర్ డి ఓ కృష్ణారెడ్డి అన్నారు.శనివారం ఆయన మండలంలోని నాగారంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ (సర్) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పరిశీలించి బి ఎల్ ఓ లు ఎన్యూమరేషన్ పత్రాలు ప్రతి ఒక్క ఇంటికి చేరాలని, ప్రతి ఒక్కరి ఓటు వృధా కాకుండా జాగ్రత్తగా, తప్పులు దొర్లకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి ఓటరు బి ఎల్ ఓ లకు సహకరించాలని తెలిపారు. ఆయనతో పాటు జిల్లా పరిషత్ డిప్యూటీ సి ఈ ఓ రాం ప్రసాద్, ఎం ఆర్ ఓ దశరథ, ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి, బి ఎల్ ఓ లు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య



**భూదాన్ పోచంపల్లి, జూలై 4 (జనంసాక్షి ):** మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన నడిగొండ మానస (30) శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మానసకు సుమారు 12 సంవత్సరాల క్రితం నడిగొండ గణేష్‌తో వివాహం జరిగింది. గణేష్ పాత సామాన్ల (స్క్రాప్) వ్యాపారం నిర్వహించేవారు. వ్యాపారం కోసం ఫైనాన్స్ ద్వారా ఆటో రిక్షాను కొనుగోలు చేయగా, వ్యాపారం సరిగా సాగకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఆర్థిక సమస్యల కారణంగా కుటుంబం మానసిక వేదనకు గురైనట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మానస తన చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. మృతురాలి తండ్రి కొండపల్లి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు.



# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్

**భూదాన్ పోచంపల్లి, జూలై 4 (జనం సాక్షి):**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ శనివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. తనను మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించిన పార్టీ అధిష్టానానికి, జిల్లా అధ్యక్షుడు బీర్ల ఐలయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య వర్ధంతి, అల్లూరి సీతారామరాజు జయంతి

**నేరేడుచర్ల జూలై 04 (జనంసాక్షి)**

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు ఎస్.కె. యూసుఫ్ అధ్యక్షతన జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి, బ్రిటీష్ పాలనకు ఎదిరించి వీరోచితంగా పోరాడిన అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కర్రూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారి త్యాగాలు, సేవాభావం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దేశ కీర్తిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు యువత ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు,ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు నీలా శ్రీనివాస్, జీఎంటి విశ్వనాథ్, సీనియర్ సభ్యులు గుండ సత్యనారాయణ, యారవ సురేష్ బాల వెంకటేశ్వర్లు, గంధం శావయ్య, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జనంపల్లి గురుకుల పాఠశాలలో ప్రత్యేక అవగాహన సదస్సు

## ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య




**రామన్నపేట, జూలై 4 (జనంసాక్షి):**

మండల పరిధిలోని జనంపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, ప్యానెల్ అడ్వకెట్లు బర్ల దేవిడ్, మామిడి వెంకట్ రెడ్డి, కూనూరు శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెజిస్ట్రేట్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. విద్యా వ్యవస్థ వల్లనే ప్రపంచాన్ని మార్చే అవకాశం ఉందని, ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. మహిళలు, విద్యార్థులు, ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యా హక్కు, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థినిలను పాఠశాలలో గాని, వచ్చి వెళ్ళే దారిలో ఆకతాయిల వల్ల ఏమైనా సమస్య అనిపించిన వెంటనే పాఠశాలలో ఏర్పాటు చేసిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గానీ తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. ప్రతి విద్యార్థి పుస్తకాలు చదవడం మీదనే దృష్టి పెట్టాలని, చెడు దారి పట్టించే ఆలోచనలు పక్కకి నెట్టేసి మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. సమాజం పట్ల మంచి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో మన హక్కులు, బాధ్యతలు నిర్వహణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, పాఠశాల ప్రిన్సిపాల్ కె.



నాగమ్మ, ఏటీపీ డి.సునీత, డిప్యూటీ వార్డెన్ బి.పల్లవి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జె.కృష్ణవేణి, హేమలత, డి. మంజుల, పి. గంగమ్మ, పోలీసు సిబ్బంది రాఘవేందర్, కృష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేటి తరానికి ఆదర్శ నేత కొణిజేటి రోషయ్య

**తుంగతుర్తి జూలై 3 (జనం సాక్షి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నేటి తరానికి ఆదర్శప్రాయుడని రాష్ట్ర పొలిటికల్ ఆర్యవైశ్య సంఘం వైస్ చైర్మన్ తాటికొండ సీతయ్య అన్నారు శనివారం మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద కొణిజేటి రోషయ్య మాజీ ముఖ్యమంత్రి జయంతి కార్యక్రమాన్ని మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోశయ్య ప్రతిపక్ష నేతగా, ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించారని అన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష నేతగా అత్యంత కీలక పాత్ర పోషించారు అని అన్నారు, బడ్జెట్ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజా సమస్యలపై పోరాటం చేసేవారని అన్నారు, రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు ఏ విధంగా తీసుకెళ్లాలో ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేవారు అని అన్నారు, ఆర్య వైశ్య మహాసభ ఏర్పాటులో ఆయన ఎనలేని కృషి చేశారని అన్నారు. సమకాలినరాజకీయాల్లో ముఖ్యమంత్రిగా. ఆర్థిక మంత్రిగా గవర్నర్గా ఎంతో ఎత్తుకు ఎదిగినప్పటికి ఒదిగి ఉండి ప్రజలకు సేవలు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు పాలవరపు సంతోష్, తల్లాడ కేదారి, బుర్ర వీరయ్య. సత్యనారాయణ. ఓరుగంటి అశోక్. తల్లాడ శ్రీనివాస్, బండారు నాగన్న, బండారు వినయ్, ఓరుగంటి సుభాష్,. తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ ప్రజలకు శుభవార్త

## బస్టాండ్‌లో టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ (కార్గో) సేవలు ప్రారంభం

మోత్కూర్ జూలై 4 (జనంసాక్షి)




మోత్కూర్ పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలకు శుభవార్త. మోత్కూర్ బస్టాండ్‌లో టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ (కార్గో) సేవలు ప్రారంభమయ్యాయి. ఈ సేవల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు పార్సిళ్లను వేగంగా, సురక్షితంగా, తక్కువ ఖర్చుతో పంపించే అవకాశం కల్పించారు. ప్రతిరోజూ ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు కార్గో సేవలు అందుబాటులో ఉంటాయి. వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా ఈ సేవలను వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. మోత్కూర్ మున్సిపాలిటీ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీజీఎస్ఆర్టీసీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## 10 గంజాయి ప్యాకెట్లతో పట్టుబడ్డ వ్యక్తి అరెస్టు రిమాండ్

### ఎస్ఐ అజ్మీరా రమేష్



**కొండమల్లేపల్లి, జూలై 4 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి బస్టాండు ఎప్పుడు ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. అటు ఇటు వెళ్లే బస్సులతో బస్టాండ్ ప్రాంతం హడావుడిగా ఉంది. ఈ క్రమంలో బస్టాండ్ సమీపంలో ఓ వ్యక్తి అటు ఇటు తిరుగుతున్నాడు. ఈ సమయంలోనే అతను ఏదో టెన్షన్ పడుతూ తేడాగా కనిపిస్తున్నాడు. దీంతో అక్కడున్న వారికి అనుమానం కలిగింది. అతను ఎందుకు తిరుగుతున్నాడో ఎవరికి అర్థం కాలేదు. ఈ క్రమంలోనే పోలీసులు అకస్మాత్తుగా ఎంట్రీ ఇవ్వడంతో గంజాయ్ గప్పుమంటూ అసలు కథ వెలుగులోకి వచ్చింది. పాల్వాయి గ్రామానికి చెందిన ఎండి అబ్బాస్ (21)తండ్రి ముజీబ్ మహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్ నుండి గంజాయి ప్యాకెట్లు గుట్టు చప్పుడు కాకుండా తీసుకు వస్తున్నాడు. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఆ యువకుడిని పోలీసులు అరెట్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడి బ్యాగు నుంచి 10 గంజాయి పాకెట్లు దొరికాయి. గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలను సేవించినా, విక్రయించినా, రవాణా చేసినా అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మత్తు పదార్థాలపై ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మత్తు పదార్థాలపై సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

## మేళ్లచెరువులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

### డివైఎఫ్ఐ డిమాండ్



**మేళ్లచెరువు జనంసాక్షి**

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను తక్షణమే ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మేళ్లచెరువులో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కళాశాల లేకపోవడంతో పేద విద్యార్థులు కోదాడ, సూర్యాపేటకు వెళ్లాల్సి వస్తోందని, ప్రైవేట్ కాలేజీల భారీ ఫీజులు భరించలేక చాలామంది చదువు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మేళ్లచెరువులో విద్యా సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమని, వెంటనే కళాశాల మంజూరు చేయాలని కోరారు. స్థానిక పరిశ్రమల్లో యువతకు ఉద్యోగాలు కల్పించాలని, సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని కూడా డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి బోయిల నవీన్, మండల కార్యదర్శి భావన ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ లేకుండా తొలగింపు చెల్లదు..

- ○డీఆర్డీఏ (పీడీ) ఉత్తర్వులు రద్దు చేసిన హైకోర్టు
- ○పి.కె. మల్లేపల్లి గ్రామ వీవోఏగా గనిపల్లి మాధవి కొనసాగింపు
- ○నోటీసు ఇవ్వకుండా, వివరణ తీసుకోకుండా జారీ చేసిన ఉత్తర్వులు చెల్లవన్న న్యాయస్థానం
- ○సహజ న్యాయ సూత్రాల పరిరక్షణకు హైకోర్టు ప్రాధాన్యం






విచారణ లేకుండానే తొలగింపు.. ఫిర్యాదు

**నల్లగొండ, జూలై 04 (జనంసాక్షి)**

పరిపాలనా నిర్ణయాల్లో సహజ న్యాయ సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని మరోసారి స్పష్టం చేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పి.కె. మల్లేపల్లి గ్రామానికి చెందిన గ్రామ వీవోఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) గనిపల్లి మాధవిని విధుల నుంచి తొలగిస్తూ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీఏ?పీడీ) జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు శుక్రవారం రద్దు చేసింది. మాధవిని యథాతథంగా వీవోఏగా కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. పి.కె. మల్లేపల్లి గ్రామ సంఘంలోని కొందరు సభ్యులు రాజకీయ ప్రభావాలకు లోనై గనిపల్లి మాధవిపై తీర్మానం చేసినట్లు తెలుస్తోంది. అనంతరం గ్రామ సంఘం ప్రతినిధులు, సంబంధిత ఏపీఎంతో కలిసి శ్రీనిధి నిధుల నిర్వహణ, బ్యాంకు రుణాల వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో మాధవిని వెంటనే వీవోఏపదవి నుంచి తొలగించాలని కోరారు. ఫిర్యాదు అందుకున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఆరోపణలపై స్వతంత్ర విచారణ నిర్వహించకుండానే, గనిపల్లి మాధవికి ఎలాంటి షోకాజ్ నోటీసు ఇవ్వకుండా, ఆమె నుంచి లిఖితపూర్వక వివరణ కూడా తీసుకోకుండా నేరుగా విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు.

**హైకోర్టును ఆశ్రయించిన మాధవి**

తనకు న్యాయం జరగలేదని, సహజ న్యాయ సూత్రాలను పూర్తిగా ఉల్లంఘిస్తూ అధికారులు వ్యవహరించారని పేర్కొంటూ గనిపల్లి మాధవి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఇరు పక్షాల వాదనలు పరిశీలించింది.

**హైకోర్టు కీలక నిర్ణయం**

విచారణ లేకుండా, ముందస్తు నోటీసు జారీ చేయకుండా, సంబంధిత ఉద్యోగి నుంచి వివరణ తీసుకోకుండా జారీ చేసిన పరిపాలనా ఉత్తర్వులు చట్టబద్ధంగా నిలవవని హైకోర్టు స్పష్టం చేసింది. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించినందున డీఆర్డీఏ (పీడీ) జారీ చేసిన తొలగింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ గనిపల్లి మాధవిని వీవోఏగా కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది.

**సహజ న్యాయ సూత్రాల ప్రాధాన్యం**

ఈ తీర్పు పరిపాలనా వ్యవస్థలో సహజ న్యాయ సూత్రాల ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తోంది. ఏ ఉద్యోగిపై ఆరోపణలు వచ్చినా, ముందుగా నోటీసు ఇవ్వడం, వివరణ కోరడం, నిష్పాక్షిక విచారణ నిర్వహించడం వంటి ప్రక్రియలను తప్పనిసరిగా పాటించిన తరువాతే చర్యలు తీసుకోవాలని ఈ తీర్పు పరోక్షంగా స్పష్టం చేస్తోంది.

హైకోర్టు తీర్పుతో గనిపల్లి మాధవికి న్యాయపరంగా ఊరట లభించగా, సరైన విచారణ లేకుండా తీసుకునే పరిపాలనా నిర్ణయాలపై ఈ తీర్పు మార్గదర్శకంగా నిలుస్తుందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. గ్రామీణాభివృద్ధి శాఖలోనూ ఈ తీర్పు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## నాగోల్‌లో ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గుర్రంపోడు, జూలై 04 (జనంసాక్షి)**



భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు నాగోల్ నియోజకవర్గ పరిధిలో అత్యంత వైభవంగా, పండగ వాతావరణంలో జరిగాయి. నాగోల్‌లోని శ్రీనివాస గుప్తా – పద్మలత నివాస ప్రాంగణంలో శనివారం నాడు ఈ వేడుకలను కనులపండువగా నిర్వహించారు. ఈ శుభకార్యక్రమానికి, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు వచ్చారు.ఘనంగా కేక్ కటింగ్ ? సన్మానాల పర్వంవేడుకల్లో భాగంగా పాశం గోపాల్ రెడ్డి తన కుటుంబ సభ్యులు, అభిమానుల కోలాహలం మధ్య ప్రత్యేకంగా అలంకరించిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న , బంధుమిత్రులు ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని నిండు మనస్సుతో ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులుఈ వేడుకలలో దుబ్బ శ్రీనివాస్ గుప్తా, పాశం పద్మలత, పాశం అలివేలమ్మ, మంద పుష్పలత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరితో పాటు పాశం గోపాల్ రెడ్డి మనవరాలు శ్రీ సాహితి అక్షర, మనుమడు దేవాన్ష్, వియ్యంకులు మరియు ఇతర కుటుంబ సభ్యులు, రాజకీయ అనుచరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. వచ్చిన అతిథులందరికీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.

# ప్రమాదాలు నివారించడంలో అప్రమత్తత అవసరం

## ఖమ్మం రూరల్ తహసీల్దార్ వినయేందర్ రెడ్డి



**ఖమ్మం రూరల్, జూలై 4:(జనంసాక్షి )**
ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ ముందస్తు అప్రమత్తతతో ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని ఖమ్మం రూరల్ తహసీల్దార్ వినయేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని గొల్లపాడు? పోలేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌డీఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విపత్తు నిర్వహణ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎన్‌డీఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ బీటెన్ సింగ్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాల వల్ల సంభవించే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు సంభవించిన సమయంలో ప్రాణ, ఆస్తి, పశుసంపద నష్టాన్ని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే ముందుగా తనను తాను సురక్షితంగా ఉంచుకుంటూ, కుటుంబ సభ్యులు, గ్రామస్తులను ఎలా రక్షించాలో ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించారు.భూకంపాలు, వరదలు, అగ్నిప్రమాదాలు, ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ప్రమాదాల సమయంలో అనుసరించాల్సిన చర్యలు, గాయపడిన వారికి అందించాల్సిన ప్రథమ చికిత్స, గుండెపోటు బాధితులకు సీపీఆర్ నిర్వహించే విధానంపై విద్యార్థులతో ప్రాక్టికల్‌గా చేయించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, గొల్లపాడు సర్పంచ్ శ్రావణి, పోలేపల్లి సర్పంచ్ మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సందీప్, నాగరాజు, సుధీర్, ఆర్ఐ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుపాలెంలో శాతవాహన శాశ్వతంగా నిలుపుదల చేయాలని వినతి

**ఎర్రుపాలెం జులై 04 (జనంసాక్షి):**
ఎర్రుపాలెంలో శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ ను శాశ్వతంగా నిలుపుదల చేయాలని కేంద్ర మంత్రి కి బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్ కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నూతక్కి నరసింహారావు, ఎర్రుపాలెం, బిజెపి నాయకులు మండల ప్రజల కోరిక మేరకు శనివారం కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ని కలిసి విన్నవించారు. దీనిపై స్పందించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విశాఖపట్నం జోన్ సెంట్రల్ సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ తరుణ్ చక్రవర్తిని శాశ్వతంగా నిలుపుదల చేయాలని లిఖితపూర్వకంగా కోరినట్లు తెలిపారు. బిజెపి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, నూతక్కినరసింహారావు, నాయకులు, అనుమోలు.సురేష్,కొమ్మినేని.కృష్ణా రావు, పింగళి. శ్రీనివాసరావు, దేవరకొండ కోటేశ్వరావు, పలువురు, బిజెపి నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి,కొండపల్లి శ్రీధర్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు బలహీన గిరిజన సమూహాల సమవేశం

**భద్రాచలం జూలై 04 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలంలో నేడు స్థానిక హరిత హోటల్‌లో ప్రత్యేకంగా బలహీన గిరిజన సమూహాల సమవేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర పీవీటీజీల ఐక్య వేదిక రాష్ట్ర పర్కింగ్ ప్రెసిడెంట్ మార్ల రమేష్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ప్రత్యేకంగా బలహీన గిరిజన సమూహాలైన (పీవీటీజీలు) చెంచు, కోలాం, తోటీ, కొండరెడ్డి ఆదిమ తెగల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలపై సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు.విద్య, వైద్యం, ఉపాధి, పోడు భూములు, అటవీ హక్కులు, గృహ వసతి, త్రాగునీరు, రహదారులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర సమస్యలపై సమావేశంలో చర్చించి, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపాలదించనున్నట్లు తెలిపారు.

# రాస్తారోకోతో కదిలిన యంత్రాంగం..

## - సారపాక-ఇరవేండి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు.



**బూర్గంపహాడ్ జూలై 04 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక నుంచి ఇరవేండి మీదుగా మణుగూరు వెళ్లే ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.ఈ సమస్య పరిష్కారం కోసం శనివారం ఉదయం 11:30 గంటలకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు.సమాచారం అందుకున్న వెంటనే సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ సంఘటన స్థలానికి చేరుకుని రహదారిపై మెటల్‌తో గుంతలు పూడ్చే పనులు చేపట్టించారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న సైడ్ కాల్వలను శుభ్రం చేయించి వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకున్నారు. ప్రజల సమస్యపై వెంటనే స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్‌ను సీపీఎం నాయకులు అభినందించారు. అయితే రహదారికి శాశ్వత పరిష్కారం చూపేలా పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.



# మాజీ ఎం ఎల్ ఏ వంగా సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించిన కొత్తగూడెం డీఎస్పీ మల్లయ్య గౌడ్

**పెనుబల్లి, జులై 4(జనం సాక్షి )**
ఇటీవల మృతి చెందిన ఇల్లందు మాజీ ఎంఎల్ఏ వంగా సుబ్బారావు కుటుంబ సభ్యులనుశనివారం భద్రాద్రి కొత్తగూడెం డీఎస్పీ మల్లయ్య గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సుబ్బారావు సతీమణి , కుమారుడు వంగా రాజేంద్ర ప్రసాద్ కు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వంగా సుబ్బారావు ప్రజాసేవలో అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోవంగా గిరిజ, వంగా దామోదర్, బజ్జూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కన్న కొడుకును కడతేర్చిన కసాయి తండ్రి



**కల్లూరుజూలై 4(జనం సాక్షి)**
కన్న తండ్రి తన కొడుకుకి ఫుల్లుగా మందు తాగించి ఇంటికి తీసుకువచ్చి కొట్టి చంపిన ఘటన కల్లూరు లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారంపట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన కొత్తపల్లి సీతారాములు ఆటో డ్రైవర్ శుక్రవారం రాత్రి సమయంలో మద్యం మత్తులో తన ఒక్కగానొక్క కుమారుడు కొత్తపల్లి కిరణ్ కుమార్(30) ను దగ్గరలోని బెల్ట్ షాపుకు తీసుకువెళ్లి ఫుల్లుగా మద్యం తాగించి తిరిగి తన ఇంటికి తీసుకొచ్చి విసక్షణా రహితంగా కొట్టి, తల వెనక భాగంపై బలమైన గాయం చేయడంతో విపరీతమైన రక్తస్రావంతో కిరణ్ కుమార్ కుప్పకూలిపోయాడు. కిరణ్ చనిపోయాడని నిర్ధారించుకున్న తండ్రి సీతారాములు తన ఆటోలో పారిపోయాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మూడు బృందాలుగా విడిపోయి హంతకుడి కోసం గాలిస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్లూరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మార్చురీకి తరలించారు.



# పాఠశాలల అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాది

- ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ కోండ్రు సృజన
- విద్యార్థులకు అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలపై సమీక్ష
- పరిశుభ్రత, విద్యా నాణ్యతపై ప్రత్యేక దృష్టి

**అన్నపురెడ్డిపల్లి, జూలై 4 (జనంసాక్షి)**
మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ కోండ్రు సృజన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, చిన్నారులకు అందుతున్న విద్య, పోషకాహారం, ఇతర సేవలను పరిశీలించడంతో పాటు పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలోని మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, నిర్వహణ తీరును సమీక్షించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వాతావరణం కల్పించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని పేర్కొన్నారు. అవసరమైన చోట మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోండ్రు రత్నం బాబు, సవలం కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ పొట్ట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మద్దులపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఏటుకూరి సుధాకర్ సహాయం



**ఖమ్మం రూరల్, జూలై 4 (జనం సాక్షి )**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బల్లలు లేక నేలపై కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితిని చూసి ఓ గ్రామ పెద్ద చొరవ చూపారు. మద్దులపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బల్లల కొరత కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రధానోపాధ్యాయురాలు సుజాత ఏటుకూరి సుధాకర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన రూ.50 వేల సొంత డబ్బులతో కొత్త బల్లలను కొనుగోలు చేసి శనివారం పాఠశాలకు అందజేశారు. బల్లల పంపిణీ సందర్భంగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయగా, ఉపాధ్యాయులు, గ్రామస్థులు సుధాకర్ రావు సేవాభావాన్ని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం ఆదర్శనీయమని పలువురు పేర్కొన్నారు. పాఠశాల అవసరాన్ని గుర్తించి ఆలస్యం చేయకుండా సహాయం అందించిన ఏటుకూరి సుధాకర్ రావుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, 17వ వార్డు కౌన్సిలర్ గొడ్డు గొర్ల కృష్ణకుమారి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురు నారాయణ, అంజయ్య, సతీష్, రమేష్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి అర్చన

## భద్రగిరి శతకంను ఆవిష్కరించిన దేవాదాయ శాఖ మంత్రి

**భద్రాచలం జూలై 04 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి శనివారం స్వర్ణ తులసి అర్చన సేవ ఆర్జిత సేవ నిర్వహించారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అదేవిధంగా విశ్వనాధ సత్యనారాయణచే రచించిన భద్రగిరి శతకం ఆడియో రికార్డును రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఆ ఆడియో రికార్డును శనివారం భద్రాచలంలో సత్యనారాయణ కుటుంబ సభ్యులు భద్రాద్రి రామయ్య పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ ఆడియో రికార్డును దేవస్థానం అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రావణ్‌కుమార్, దేవస్థానం పర్యవేక్షకులు ఎల్ సాయిబాబా, ఎ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



# జిల్లా కోర్టును సందర్శించిన జస్టిస్ జె. శ్రీనివాసరావు.. ఫ్యామిలీ, ఎస్సీ/ఎస్టీ కోర్టుల ఏర్పాటుకు వినతి

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జి జస్టిస్ జె. శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టును సందర్శించారు.,

**కొత్తగూడెం (జనంసాక్షి):**

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ జె. శ్రీనివాసరావు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు, కక్షిదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఔషధాలయాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.



ఈ సందర్భంగా జిల్లాలో ఫ్యామిలీ కోర్టుతో పాటు ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని జస్టిస్ జె. శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అడ్వకేట్లు మారపాక రమేష్, అంబటి రమేష్, అడపాల పార్వతి, అడపాల మహాలక్ష్మి, మణిదీప్ నాయుడు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడకు కేంద్రం జోక్యం చేసుకోవాలి

**- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేత**

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం జనం సాక్షి :**



ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి మనుగడకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి సింగరేణి మనుగడతో పాటు ఆర్థిక పరిస్థితు మెరుగుపరచాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సింగరేణి మనుగడ,సంస్థ ఆర్థిక బలోపేతం,కొత్త బొగ్గు గనుల కేటాయింపు వంటివి జడ్పీ విధంగా చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో కోరారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుండి రావాల్సిన సుమారు రు.56వేల కోట్ల బకాయిల వసూళ్లు చేసే విధంగా చూడాలని తదితర కీలక అంశాలపై సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రస్తుతం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించిన అనాలోచిత, అసమర్థ విధానాల కారణంగా సింగరేణి ఆర్థిక పరిస్థితి బలహీనపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పలు గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో భవిష్యత్తులో కొన్ని గనులు మూతపడే ప్రమాదం నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్‌కో,జెన్‌కో తదితర సంస్థల నుండి రావాల్సిన సుమారు రు.56,000 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా,తాడిచెర్ల బొగ్గు బ్లాక్?ఎవ, మణుగూరు పీకే ఓసీ?ఎఎ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టులను సింగరేణికి కేటాయించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇల్లందు పూసపల్లి ఓసీ ప్రాజెక్టును వెంటనే ప్రారంభించేలా సింగరేణి యాజమాన్యానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.తాడిచెర్ల బొగ్గు బ్లాక్?ఎఎలో సుమారు 277 మిలియన్ టన్నుల, మణుగూరు పీకే ఓసీ?ఎఎ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టులో సుమారు 215 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే ఈ గనులను సింగరేణికి కేటాయించడం ద్వారా సంస్థ భవిష్యత్తు మరింత బలోపేతం కావడంతో పాటు వేలాది మంది కార్మికుల ఉపాధికి శాశ్వత భరోసా లభిస్తుందని వివరించారు.మణుగూరు ప్రాంతంలోని ప్రస్తుతం కొనసాగుతున్న గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో, పీకే ఓసీ?ఎఎ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు ఫైనాన్షియల్ బిడ్ వేలంలో సింగరేణి తప్పనిసరిగా పాల్గొనేలా ఆదేశాలు జారీ చేసి,వేలం ద్వారా ఆ గనిని సింగరేణికే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.బొగ్గు తవ్వకాల రంగంలో సింగరేణికి ఉన్న శతాబ్ద కాలపు అనుభవం,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, సమర్థవంతమైన యంత్రాంగం, బలమైన మౌలిక సదుపాయాలు ఈ ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహించే పూర్తి సామర్థ్యం సింగరేణికే ఉందని ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అంశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యంతో సమీక్ష నిర్వహించి,కొత్త గనుల కేటాయింపు,బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దీంతో వేలాది మంది కార్మికుల ఉపాధి భద్రతతో పాటు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి,దేశ ఇంధన భద్రత మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**దమ్మపేట జూలై 4 (జనం సాక్షి):**

దమ్మపేట మండల పరిధిలోని జమీందారు బంజర గ్రామశివారులో పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు.స్థానిక పామాయిల్ తోటలో సాయంత్రం 5:20 గంటలకు ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో దమ్మపేట ఎస్సై తమ సిబ్బందితో దాడి చేయగా ముగ్గురు వ్యక్తులు,రెండు ద్విచక్ర వాహనాలు 4,300 రూపాయల నగదు సీజ్ చేసి అనంతరం స్టేషన్ తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు దమ్మపేట ఎస్సై రాజేష్ కుమార్ తెలిపారు.

# న్యూ ఇరా కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ వేడుకలు




ఖమ్మం, (జనంసాక్షి) :

నూతనంగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ న్యూ ఇరా కళాశాలలో ఫ్రెషర్స్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పడం, కళాశాల సంస్కృతి సాంప్రదాయాలను పరిచయం చేయడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ఐ.వి రమణారావు, డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు, అధ్యాపక బృందం, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, సీనియర్ విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో నూతన విద్యార్థులు హాజరై వేడుకను విజయవంతం చేశారు. కళాశాల చైర్మన్ ఐ.వి రమణారావు, డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫ్రెషర్స్ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్య ప్రదర్శనలు, వినోదాత్మక ప్రదర్శనలు, ఫ్యాషన్ వాక్, ప్రతిభా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ఉత్సాహం, సృజనాత్మకత, కళా ప్రతిభ అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు తమ అనుభవాలను పంచారు. కళాశాలలో అమలవుతున్న విద్యావిధానాలు, క్రీడా కార్యక్రమాలు, సాంస్కృతిక, సృజనాత్మకత పెంపొందించే కార్యక్రమాలు, ఎన్.సి.సి, ఇతర విద్యార్థి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కళాశాల చైర్మన్ ఐ.వి రమణారావు మాట్లాడుతూ.. కళాశాల జీవితమే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని, విద్యతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యతలను ఈ సమయంలోనే అలవరుచుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. కళాశాల విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలను అందిస్తోందని వివరించారు. డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ.. ఉన్నత విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాదని, సృజనాత్మకత, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి కళాశాల జీవితం గొప్ప అవకాశమని అన్నారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.



